## ॥ ధనుర్మాసోత్సవమ్ ॥ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ॥

**॥ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 09.01.2022 ॥**

**॥ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ॥**

**॥ గానం : డా॥ ఆముక్తమాల్యద సుషమ బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ॥**

**01.** పల్లవి : నిజభక్త మణులకు నీవె దాసుండవై ... ।
నెగడెడు ఔదార్యము గల ... పరమాత్మా ... ।
కరుణింప వేగరమ్మా ॥

॥ నిజభక్త ॥

**02.** చరణం : దేవకీ గర్భమున ఉదయించి మహా తేజమున ।
నొక రాత్రి ... మరల యశోదకు నందనుడౌ ... ।
నీ చరిత్రమును పొగడంగ ఇల ఏరికైనను తరమా కృష్ణా ॥

॥ నిజభక్త ॥

**03.** చరణం : చిరతరాసూయచే శౌరీ నిను కంసుడంతమొందింప ।
తలచగా ... వాని ధైర్యమును పోకార్చి ... కుక్షి లోపలను ।
గురుతరమౌ ప్రళయాగ్ని వలెను వ్యాపించితి వౌరా ॥

॥ నిజభక్త ॥

**04.** చరణం : బాలగోపాల పెరియ ఫిరాట్టికి చాల నర్హమౌ ।
సంపదలిడ ... ఆలీల నిను గోరి చేరితిమి ... నీలవర్ణ నీ ।
వీర చరిత్రము పాడి సంతసించితిమి కృష్ణా ॥

॥ నిజభక్త ॥

\- \- \-